# ప్రజా సేవ కోసమే ఉద్యోగాన్ని వదిలేశా..


అవుసుల తండాలో నృత్యం చేస్తూ షిండేకు స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు

- నేను జుక్కల్ గడ్డ మీద పుట్టిన బిడ్డను
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్ షిండే
- నిజాంసాగర్ మండలంలో ఎన్నికల ప్రచారం

నిజాంసాగర్, నవంబర్ 24: ప్రజా సేవ చేయడం కోసమే ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చానని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. తాను ఈ గడ్డ మీద పుట్టిన బిడ్డనని, మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజుతో కలిసి మండలంలోని సింగీతం, తెల్గాపూర్, అవుసులతండా, గిర్నితండా, మగ్దుంపూర్, గాలీపూర్, కొమలంచ, మహ్మద్‌నగర్ గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు ఆయనకు బోనాలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ముందుగా సింగీతం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు నాన్ లోకల్ అని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి సంగారెడ్డి జిల్లాకు చెందిన వాడు కాగా.. బీజేపీ అభ్యర్థి నిజామాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి అన్నారు. తాను ఇప్పటికే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. మరోసారి గెలిపిస్తే సీఎం కేసీఆర్ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. పదేండ్లలో చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు ఉన్నదని, బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే పింఛన్లు, రైతుబంధును విడుతల వారీగా పెంచుతుందని తెలిపారు. అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించుకునేలా సహాయం చేస్తామని చెప్పారు. అనంతరం మహ్మద్‌నగర్‌లో ప్రచారం నిర్వహించగా.. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కొమలంచ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్‌లో చేరిక..**

ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే షిండే కొమలంచ గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ సర్పంచ్ పోతా గౌడ్‌తోపాటు కాంగ్రెస్, బీజేపీకి చెందిన యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే షిండే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, సీడీసీ చైర్మన్ గంగారెడ్డి, మోహన్‌రెడ్డి, వాజిద్‌అలీ, నర్సింహారెడ్డి, విఠల్‌రెడ్డి, రమేశ్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు లావణ్య, శ్రీధర్‌రెడ్డి, శైలజ, నారాయణ, చందర్, అంకితా శ్రీనివాస్, రెడ్యానాయక్, లక్ష్మీనారాయణ, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




కొమలంచ మాజీ సర్పంచ్ పోతాగౌడ్‌కు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే షిండే, మాట్లాడుతున్న ఎమ్మెల్యే షిండే, ఎమ్మెల్యేకు బొట్టుపెడుతున్న మహిళ

## అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

పిట్లం, నవంబర్ 24: పిట్లం మండలంలోని చిల్లర్గి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు, యువకులు ఎమ్మెల్యే హన్మంత్‌షిండే సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే షిండే గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి షిండే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలను వివరించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చేందుకు కష్టపడి పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో గైని వినోద్, శంకర్, వడ్డేపల్లి సుభాష్, సాగర్, లింగ్రాం తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే షిండే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చిల్లర్గి గ్రామస్తులు

## దివ్యాంగులకు ఫిజియోథెరపీ

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 25: దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ చేయడంతో మంచి ఫలితాలు వస్తాయని డాక్టర్ విశాలాక్షి అన్నారు. పెద్దకొడప్‌గల్‌లోని భవిత కేంద్రంలో శుక్రవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ విశాలక్ష్మి దివ్యాంగులతో పలు వ్యాయామాలు చేయించారు. ఇంటి వద్ద చేయించాల్సిన వ్యాయామాలను దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. శారీరక వైకల్యం ఉన్న చిన్నారులకు నిత్యం వ్యాయామం చేయిస్తే వారి వైకల్యం క్రమంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించే ఫిజియోథెరపీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం కమల, సీఆర్పీ గోపాల్‌సింగ్, ఉపాధ్యాయులు బలరాం, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.


నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా విడుదల అవుతున్న నీరు

## నిజాంసాగర్ నీటి విడుదల

నిజాంసాగర్, నవంబర్ 24: నిజాంసాగర్ ఆయకట్టు కింద యాసంగి పంటల సాగు కోసం ప్రాజెక్టు నుంచి నీటిని గురువారం సాయంత్రం నుంచి విడుదల చేస్తున్నట్లు ఏఈ శివకుమార్ తెలిపారు. సాగర్ ఆయకట్టు కింద డిస్ట్రిబ్యూటరీ 28 వరకు యాసంగి పంటల తుకాల కోసం ప్రధాన కాలువ ద్వారా 850 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నామని అన్నారు. ఆయకట్టు రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు (17.80 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1404.19 అడుగులు (16.63 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నదని తెలిపారు.

## ఓటు హక్కుపై అవగాహన

పిట్లం, నవంబర్ 24: మండలంలోని మార్దండ గ్రామంలో శుక్రవారం ఐకేపీ సీసీ రాజు తన బృందంతో కలిసి ఓటు హక్కుపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మంచి వ్యక్తిని ఎన్నుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భీంరావు తదితరులు పాల్గొన్నారు.


ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐకేపీ సిబ్బంది

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**కమర్షియల్ కొరకు అద్దెకు ఇవ్వబడును**

★నిజామాబాద్ కంఠేశ్వర్ రోడ్ ధనలక్ష్మి బ్యాంక్ బిల్డింగ్ 1st ఫ్లోర్‌లో 2000 Sft. 2nd ఫ్లోర్‌లో 1000 Sft. కమర్షియల్ కొరకు అద్దెకు ఇవ్వబడును. సెల్: 98483 45050
NTZ-318488

**CHANGE OF NAME**

★I KOMMULA TIRUPATHI S/o. RAJESHWER, H.No.2-95, Kotarmoor, Armoor, (D) Nizamabad. Changed my Name as KOMMULA THIRUPATHI S/o. RAJESHWAR
NTZ-318682

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
GST వర్తించును
సెల్: 91827 77590

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.